# కర్నూలు । నంద్యాల వార్త

14 జూలై, 2024 ఆదివారం పేజీలు 4


## మరో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు కృషి

### -మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

**కర్నూలు విద్య, జూలై 13, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో ప్రస్తుతమున్న స్పోర్ట్స్ అథారిటి స్విమ్మింగ్‌పూల్ అభివృద్ధితో పాటు మరో స్విమ్మింగ్‌పూల్ ఏర్పాటుకు అవసరమైన కృషిచేస్తామని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. కర్నూలు నగరంలోని స్పోర్ట్స్ అథారిటి స్విమ్మింగ్ పూల్‌లో ఏర్పాటుచేసిన 9వ సబ్‌జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అక్వాటిక్ చాంఫియన్ పోటీలను అయన ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావుతోపాటు స్విమ్మింగ్‌పూల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ 1974లో తాను కర్నూలుకువచ్చిన కొత్తలో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం జరుగుతున్న సమయంలో తన సహకారం కోరారని తాను అందుకు సహకరించినట్లు తెలిపారు. స్విమ్మింగ్‌పూల్‌లో జరిగిన ప్రతి అభివృద్ధిలో తన భాగస్వామ్యం ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉందన్నారు. నగరంలోని స్విమ్మింగ్‌పూల్ అసోసియేషన్ రాష్ట్రంలోనే అత్యుత్తమ అసోసియేషన్‌గా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయనకొనియాడారు. ప్రస్తుతం జరుగుతున్న పోటీలకు సబంధించి బహుమతుల ప్రధానానికి అవసరమయ్యే రూ.50 వేలు తన కుమారుడు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ పేరుమీద తాను అందజేస్తానని తెలిపారు. ఈపోటీల విజేతలకు తన కుమారుడు టీజీ భరత్ పేరుమీద బహుమతులు అందజేయాలని కోరారు. నగరంలోని ఏపీఎస్పీ బెటాలియన్‌లో స్విమ్మింగ్ ఏరా ్పటు చేసేందుకు తాను


2లో

ప్రయత్నించానని అయితే బెటాలియన్ అధికారులు అందుకు ఏకారణం చేతనో ముందుకు రాలేదని తెలిపారు. కర్నూలు నగరంలో తగిన స్థలం లభిస్తే మరో స్విమ్మింగ్‌పూల్ నిర్మాణానికి అవసరమైన కృషిచేస్తానని తెలిపారు.

## ఆకస్మిక తనిఖీలతో అధికారుల్లో దడ పుట్టిస్తున్న ఎమ్మెల్యే


2లో

**బేతంచెర్ల, జూలై 13, ప్రభాతవార్త:** డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకా ష్‌రెడ్డి వారానికి ఒకసారి మండలానికి రావడంతోపాటు ఆకస్మికంగా ప్రభుత్ వ కార్యాలయాలు, వైద్యశాలను తనిఖీ చేస్తూ అధికారుల్లో దడ పుట్టిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం స్థానిక శేషారెడ్డి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా ఎమ్మెల్యే తనిఖీ చేశారు. కనీస సమాచారం లేకపోవడంతో అధికారులు ఉక్కిరిబిక్కిరయ్యారు. పలు విషయాల పై వైద్యులతో ఎమ్మెల్యే ఆరా తీయడం జరిగింది. వైద్యశాలలో కొరవడిన సౌకర్యాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని రావడం జరిగింది. అయితే విధులు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్యే నగర పంచాయతీ కార్యాలయానికి ఆకస్మికంగా వెళ్లడంతో కమిషనర్‌తోపాటు సిబ్బంది ఉక్కిరిబిక్కిరయ్యారు. నగర పంచాయతీలోని పలు సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం చర్యలు ఏమి తీసుకుంటున్నారని కమిషనర్‌ను నిలదీశారు. దీని పై కమిషనర్ తడబడుతూ సమాధానం ఇచ్చారు. త్వరలోనే గోరుకల్లు రిజర్వాయర్ వాటర్ వస్తుందని తగిన స్టోరేజీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఆయా కాలనీల్లో ఉన్న బోర్లకు మరమ్మతులు చేయడంతో తాగునీటి సమస్య కొంతవరకు పరిష్కారమవుతుందని స్థానిక నాయకులు సూచించారు. అయితే విద్యుత్ బిల్లుల భారం అధికంగా ఉంటుందని కమిషనర్ ఎమ్మెల్యేకు వివరించారు. స్టోరేజీ కోసం ట్యాంకు ఏర్పాటు చేసేందుకు బుగ్గానిపల్లె దారిలో గల నగర పంచాయతీ అభివృద్ధి కోసం మూడెకరాల పొలం కొని ప్రభుత్వానికి అధిక ధరకు అమ్మారన్న విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. దీని పై కమిషనర్ ఎమ్మెల్యేకు వివరాలు వెల్లడిస్తారని చెప్పారు. అయితే గోరుకల్లు నుంచి వచ్చే నీటిని స్టోరేజీ చేసుకుని పొలాలకు వదిలేందుకు తగిన ట్యాంకు ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించాలని ఎమ్మెల్యే కమిషనర్‌ను ఆదేశించారు. అలాగే పలు కాలనీల్లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించడం జరిగింది. అనంతరం టీడీపీ కార్యాలయం నందు మండలంలోని వివిధ గ్రామాల కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయ సంఘం ఎస్టీయు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పీఆర్‌సీని కనీసం 11శాతానికి పెంచేలా చూడాలని ఉపాధ్యాయులు విన్నవించగా ఎమ్మెల్యే చమత్కరిస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు 11 సీట్లకే పరిమితం చేసి మీరు 11శాతం డిమాండ్ చేస్తున్నారా అని అన్నారు.

# పోస్టింగ్‌లు..పైరవీలు

- క్యూ కడుతున్న అధికారులు, ఉద్యోగులు
- కోరుకున్న పోస్టు కోసం లాబీయింగ్
- సీట్లపై కర్చీఫ్ వేసుకుంటున్న వైనం
- నూతన అధికారులకే ప్రాధాన్యం

"ప్రభుత్వంలో కీలకమైన శాఖల్లో పోస్టింగ్‌ల కోసం అధికారులు..ఉద్యోగులు పాట్లు పడుతున్నారు. పోస్టింగ్‌ల కోసం పార్టీలో ఇంతవరకు ఆతని మోహం కూడ కనపడని ఓ నేత ఇంటికి క్యూ కడుతున్నారు. అధికారులకు ఇప్పటి ఆ వ్యక్తి ఏవరో కూడ తెలియక సోషల్ మీడియాలో ఫోటో అయిన దొరుకుతుందా..? అని వెతుకుతున్నారంటా..? అధికారులు. ఆయన కోసం అధికారులు పడిగాపులు కాస్తున్నారంటే డిమాండ్ ఏస్థాయిలో ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు అంటూ అధికారులు చర్చించుకుంటున్నారు. సీనియర్ నాయకు లైయితే పార్టీ కోసం కష్టపడినా గుర్తింపు లేకపోయిందని ఆందోళన చెందుతున్నారు. కోరుకున్న సీటు కోసం లాబీ యింగ్ చేసుకుంటున్నారు. కొందరైతే ఫలానా సీటు తనదే నంటూ కర్చీఫ్ వేసుకుంటున్నారు. కాగా వైసిపితో అంటకాగిన అధికారుల్లో ఆందోళన నెలకొంది. వైసిపి ఎమ్మెల్యే చెప్పినదాని కల్లా తలూపిన అధికారులకు ఇక గడ్డుకాలమేన్న ప్రచారం సాగుతుంది. అధికార పార్టీ ముద్ర వేసి లూప్‌లైన్‌లో ఉంచిన అధికారులకు మంచి రోజులు రానున్నట్టు తెలుస్తోంది. రెవిన్యూ, పోలీసు, మునిసిపల్, పంచాయతీరాజ్ శాఖల్లో భారీగా బదిలీలు జరిగే అవకాశాలున్నాయి."

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుతీరింది. మంత్రుల నియామకం పూర్తైంది. త్వరలో బదిలీల ప్రక్రియ ప్రారంభమవుతుందని అధికార వర్గాలు అంచనాకు వచ్చాయి. సమయం సమీపిస్తుండటంతో ముందుగానే అధికార పార్టీ నాయకులను కలసి ఫలానా పోస్టు తనకు కావాలని కొందరు అధికారులు, ఉద్యోగులు ఇప్పటికే కోరినట్లు సమాచారం. మునిసిపాలిటీ, పంచాయతీరాజ్, పోలీసు, రెవిన్యూ, సబ్ రిజిస్ట్రార్ శాఖల్లో పోస్టి ంగ్‌ల కోసం పోటీ అధికంగా ఉందనే చర్చ జోరుగా సాగుతుంది. ఇది కాస్త ప్రజా ప్రతినిధికి తలనొప్పిగా పరిణమిస్తున్నట్లు వారి అనుచరులు చెబుతున్నారు. కొత్త ప్రభుత్వం రావడంతో గత ప్రభుత్వంలో పోస్టింగులు పొందిన వారిలో చాలా మంది లూప్‌లైన్‌కు పోక తప్పదు. వైసిపి ముద్ర వేసుకున్న అధికారులు ఈ ఐదు సంవత్సరాలు గాలిలో ఉండాల్సిందే. కొత్త ప్రభుత్వం రావడంతో ద్వితీయ శ్రేణి నాయకులు మొదలుకొని కొందరు ముఖ్య నేతలు పోస్టింగ్‌ల కోసం పెద్ద ఎత్తున పైరవీలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు ఆదాయ వనరుగా ఈ వ్యవహారం మారిపోయింది. డిమాండ్ ఉన్న శాఖల్లో పెద్ద ఎత్తున టార్గెట్లు పెట్టినట్లు ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఇందులో ప్రజాప్రతినిధి ప్రమేయం ఏ మేరకు ఉందో తెలియదు గానీ బయట మాత్రం వ్యవహారం జోరుగా సాగుతోంది.

గడిచిన ఐదు సంవత్సరాలుగా ఆదాయ మార్గాలు మూసుకుపోవడంతో ప్రస్తుతం కూటమిలో కొందరు అన్నింటిలోనూ నాలుగు పైసలు సంపాదించుకోవాలని పలుమార్గాల్లో ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఉద్యోగుల బదిలీలు, వాలంటీర్ల, స్టోర్ డీలర్ల నియామకం ఆదాయ వనరుగా మార్చుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా రెవిన్యూ, పోలీసు బదిలీల వ్యవహారం పైసల చుట్టు తిరుగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. డిమాండ్ ఉన్న పోస్టులు దాదాపు లక్షల్లో టార్గెట్ పెట్టుకొని పోస్టింగ్ ఇప్పిస్తామని గట్టిగా నమ్మ పలుకుతూ తమ చుట్టూ తిప్పుకుంటున్నట్లు సమాచారం. అధికార పార్టీ యువనేత యువగళం పాద యాత్ర సందర్భంగా అనేక సందర్భాల్లో తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే పోస్టింగ్ల విషయంలో చాలా పారదర్శకంగా వ్యవహరిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. పైగా ప్రభు త్వానికి చెడ్డ పేరు రాకుండా ఈ విమర్శలు, ఆరోపణలకు బ్రేక్ ఇచ్చి పారదర్శక నియామకాలు చేయాల్సిన అవసరం ఉందని పార్టీ సీనియర్ నేతలు పేర్కొంటున్నారు. డబుల్ గేమ్ ఆడేవారిని పార్టీకి దూరం పెట్టాలని ప్రజలు కోరుతు న్నారు. పార్టీ పేరు చెప్పుకొని అక్రమ వ్యాపారం, భూ దందా లు చేసే చోటా నాయకులపై నిఘా ఉంచి వారిని పార్టీకి దూరంగా ఉంచితే మంచిదంటున్నారు. బయట జరుగుతున్న వివిధ రకాల ప్రచారాలకు బ్రేక్ చేయాల్సిన అవసరం ఉంది.

**ఎమ్మిగనూరు క్రైం జూలై, 13 ప్రభాతవార్త :**

### అత్యాచారం చేసి హత్య చేసిన

## దుండగులను ఉరితీయాలి

- ప్రభుత్వం బాధిత కుటుంబానికి రూ. 10లక్షలు ఇచ్చి ఆదుకోవాలి
- ప్రభుత్వం సంఘటన పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం విడ్డూరం
- నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డికి ఫోన్‌చేసినా స్పందన కరువు
- కుటుంబానికి ఉద్యోగంఇచ్చి ఇద్దరి పిల్లలను ప్రభుత్వం చదివించాలి
- ఆలూరు ఎంఎల్‌ఏ విరుపాక్షి డిమాండ్

2లో



**పగిడ్యాల, జూలై 13, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి పరిధిలోని కొత్త ఎల్లాల గ్రామానికి చెందిన పాతముచ్చుమర్రి గ్రామానికి చెందిన 9సంవత్సరాల అమ్మాయిపై అత్యాచారం చేసి హత్యచేసిన సంఘటన రాష్ట్రంలో సంచలనంగా మారింది. ఆదివారం సంఘటన జరిగినా ఇంత వరకు అమ్మాయి ఆచూకి దొరగడంలేదనీ ఆనవాలులేకుండా చేసిన దుండగులను ఉరితీయాలనీ ఆలూరు ఎంఎల్ఏ విరుపాక్షి అన్నారు. శనివారం కొత్త ఎల్లాల గ్రామానికి వచ్చి వాసంతి తల్లిదండ్రులు సంగెం మద్దిలేటి, సుజాత బాధిత కుటుంబాన్ని పరమార్శించారు. ఎంఎల్ఏను అమ్మాయి ఏమి చదువుతుంది ఎప్పుడు ఇంటి నుండి బయటకు వెళ్లి ఎంతవరకు తిరిగిరాకపోవడంతో పోలీసులకు ఎప్పుడు ఫిర్యాదు చేశారు. అమ్మాయి ఎవ్వరు తీసుకెళ్లారనీసమాచారం ఎలా తెలిసిందనీ ప్రశ్నించారు. చిన్నా అమ్మాయి ముగ్గురి అన్నాలు తోలుకొని వెళ్లారనీ చెప్పారనీ పోలీసులు ఆముగ్గురిని మంగళవారం విచారించగా అత్యాచారం చేసి హత్య చేశామనీ సమాధానం చెప్పడంతో దిగాలు చెందామనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా మీకు ఎంత మంది పిల్లలు ఉన్నారనీ అడగగా పెద్ద అమ్మాయి 6వతరగతి చదువుతుంది. అబ్బాయి 3వ తరగతి చదువుతున్నాడనీ సమాధానం చెప్పడంతో ఇంత చిన్న అమ్మాయిని అత్యారం చేసిన దుండగులను తెలంగాణలో దుండగులను కాల్చిన విధంగా కల్చివేస్తేగానీ ఈ లాంటి సంఘటనలు పునరావృతం కావనీ ఎంఎల్ఏ అన్నారు. బాధితులకు అండగా వుండవలసిన పాలకవర్గం నిందితులకు అండగా వున్నందున వారం రోజులు గడుసున్నా ఇంత వరకు అమ్మాయి శవం అచూకి దొరకక పోవడంపట్ల అనుమానాలు వ్యక్తం కావడంతోపాటు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనీ విశదమవుతుందన్నారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ హాయాంలో మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా దిశ చట్టం తీసుకుని రావడం జరిగిందన్నారు. హోం మంత్రి ప్రమాణ స్వీకారం చేపట్టిన వెంటనే మహిళలకు ఏమి జరిగినీ ఏలాంటి సంఘటన జరిగినా సహించేది లేదనీ ప్రకటించారనీ ఒక 9సంంత్సరాల బాలికపై అత్యచారం చేసి హత్యచేసిన సంఘటన రా ష్ట్రంలో సంచలనంగా మారిని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డికి ఫోన్ చేస్తే ఎత్తడంలేదనీ అదేవిధంగా రాష్ట్ర హోంమంత్రి మహిళ అయివుండికూడా స్పందకపోవడంతో విడ్డూరమన్నారు.

### నంద్యాల నూతన యస్‌పిగా

## అదిరాజ్‌సింగ్ రాణా



నంద్యాల, జూలై 13,ప్రభాతవార్తప్రతినిధి నంద్యాల జిల్లా యస్‌పి రఘువీరారెడ్డిని డిజిపి బదలీ చేశారు అయనను డిజిపి హెడ్ క్వార్టర్స్ లో అఫీసులో రిపోర్టు చేసుకోవాలని అదేశారు జారీ చేస్తున్న నూతన యస్‌పిగా అదిరాజ్‌సింగ్ రాణాకు పోస్టింగ ఇచ్చారు. ప్రనస్తుతము ఈయ న యన్‌టిఆర్ పోలీసు కమీషనరేట్లఓ డిప్యూటి కమీషనరుఅప్ పోలీసు గా పని చేస్తున్నారు. ఈయనను నంద్యాల జిల్లా యస్‌పిగా రిపోర్టు చేసుకోవాలని డిజిపి అదేశాలు జారీ చేశారు.

### కర్నూలు జిల్లా ఎస్పీగా...

## బిందు మాధవ్



**కర్నూలు జూలై 13 ప్రభాతవార్త** : రాష్ట్రంలోని ఐపీఎస్ బదిలీలలో భాగంగా బిందు మాధవ్ ను కర్నూలు జిల్లా ఎస్పీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం కర్నూలు జిల్లా ఎస్పీగా ఉన్న కృష్ణకాంత్ ను నెల్లూరు జిల్లా ఎస్పీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఎన్నికల సమయంలో పల్నాడు జిల్లా ఎస్పీ గా బిందు మాధవ్ ఐపీఎస్ గారు పని చేసారు.

## సర్వజనవైద్యశాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం

### అసుపత్రిలోని రోగులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టరు రాజాకుమారి


2లో

**నంద్యాల, హస్పటల్, జూలై 13,ప్రభాతవార్త** సర్వజన ప్రభుత్వ వైద్యశాల్లో నెలకొన్న సమస్య లన్నింటిని పరిష్కరించి రోగులకు మెరుగైన వైద్యం అందించి వారిని అదుకుంటామని జిల్లా కలెక్టరు రాజాకుమారి చెప్పారు. శనివారము నంద్యాల ప్రభుత్వ అసుపత్రిని కలెక్టరు అకసిక్మంగా తనికి చేశారు. ఈసందర్భమగూ అమె మాట్లాడుతూ వైద్య సేవలు నిమిత్తం ప్రభుత్వ సర్వజన వైద్యవాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య చిక్సిలు అందించడముతో పాటు అత్యవసరమైన మందులను కూడా సరఫరా చేయాలిని వైద్య సిబ్బందిని అదేశించారు. యాంసిహెచ్‌బ్లాక్‌లో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కారించాల్సి న సమస్యలపై ప్రత్యేక దృష్టిసారి ంచి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. హస్పటల్లోని పలు వార్డులను తనికీ చేస్తూ సంబదిత విబాగాల డాక్టర్లను అడగి సమస్యలపై అరా తీశారు.తమ స్థాయిలో పరిస్కారించాల్సి న సమస్యలపై నివేదికలు ఇవ్వాలని కలెక్టరు డాక్టర్లకు సూచించారు. అక్సి జన్ సప్లై ఓపిలో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కూర్చునే ప్రదేవాల కల్పిస్తున్న సౌకర్యాలుపై వివారలను అడిగి తెలుసుకున్నారు. అసుప త్రిలోని ఎంసిహెచ్ బ్లాకు క్యాజువాల్టి ఔట్ పేషంటు, ఇన్ పేషంట్లు ,లేబర్ రూమ్ ఎస్ఎన్సియు తదితర విబాగాలను పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మరై ఎన్ని సిటీ స్కాన్‌లు రోజుకు ఎన్ని చేస్తారనే విషయాలపై అరా తీసి రికార్డులను పరిశీలించారు. అసుపత్రి తనికీలో బాగంగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై పేషంట్లు అడిగి తెలుసుకున్నారు. అసుపత్రిలోఅపరేషన్‌కు అవసరమైన వైద్యపరికరానలు అసుపత్రి అబివీద్ధి నిది నుండి కొనుగోలు చేయాలిన జిల్లా కలెక్టరు మెడికల్ సూపడెంట్ డాక్టరు వరప్రసాదకు అదేశాలు జారీ చేశారు. అసుపత్రి అబివృది కమిటికి సంబందించి ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపాలనా న్నరు. జిలా నలుమూలనుండి డాక్టరులపై ఎంతో నమ్మకముతో వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించి వారిని అదుకోవాలని డాక్టర్లకు సూచించారు. ప్రభుత్వ సర్వోజన

## కర్నూలు రైల్వేస్టేషన్‌ను అన్నివిధాల అభివృద్ధి చేస్తా - ఎంపీ బస్తిపాటి



**కర్నూలు హాస్పిటల్, జూలై 13, ప్రభాతవార్త:** కర్నూలు రైల్వేస్టేషన్‌ను అన్నివిధాల అభివృద్ధి చేస్తామని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. ఎంపీ హోదాలో మొదటిసారి రైల్వేస్టేషన్‌ను సందర్శించిన ఆయన స్టేషన్ మేనేజర్ శేషఫణితో కలిసి రైల్వేస్టేషన్‌ను పరిశీలించారు. అనంతరం అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద చేపడుతున్న పనులను తనిఖీ చేసి పనులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర భంగా రైల్వే ఉద్యోగుల హెచ్ఆర్ఏను 10 శాతం నుండి 20 శాతానికి పెంచాలని, అలాగే కర్నూలు నుండి విజయవాడకు ప్రత్యేక రైలును వేయాలని అధికారులు ఎంపీని కోరారు. అనంతరం ఎంపీ నాగరాజు మాట్లాడుతూ రైల్వేస్టేషన్‌లో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని కేంద్రమంత్రులతో చర్చించి వాటిని పరిష్కరిస్తానన్నారు. ప్రజలు రైల్వేసేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో స్టేషన్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ మునాజీ రావు, సర్వీసు ఇంజనీర్ శివ తదితరులు పాల్గొన్నారు.

### అమ్మాయిని అత్యాచారం చేసి హత్యచేసిన

## ముగ్గురు బాలురు తప్పడు సమాచారం

- బాలుర బంధువులిచ్చిన సమాచారంతో కృష్ణానదిలో వాసంతి శవం కొసం గాలింపు
- పాతముచ్చుమర్రి పార్కునుండి వాసంతిని తరలించిన ప్రదేశం పరిశీలించిన డిఎస్పీ


2లో

**పగిడ్యాల, జూలై 13, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి గ్రామ పరిధిలోని కొత్త ఎల్లాల గ్రామానికి చెందిన అమ్మాయిని అత్యాచారం చేసిన ముగ్గురు బాలురు హత్యచేసిన సంఘటనరాష్ట్రంలో సంచలనం సృషి ంచింది. ఒక అమ్మాయి ఇచ్చిన సమాచారంమేరకు వాసంతిపై అత్యాచారానికి పాల్పడిన ముగ్గురు అబ్బాయిలు తాము అత్యాచారం చేసి హత్యచేసి ముచ్చుమర్రి ఎత్తిపోత పథకం కాలువలో పడేశామనీ పోలీసులుకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఎపీ ఎస్డీఆర్ఎఫ్ బలగాలు కాలువలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టినా ఫలితంలేకపోవడంతో ఎన్‌డిఆర్ఎఫ్ బలగాలను రంగలోకి దించారు. సోనార్ న్యాగివేషన్ ద్వారా దాదాపు 35అడుగులలోతులోకి కెమరానుతీసుకుని వెళ్లి అనుఅనువును గాలించారు.అయినా వాసంతి శవం అచూకి లభ్యంకాలేదు. మళ్లీ ముగ్గురు అబ్బాయిలను విచారించగా ముచ్చుమర్రి ఎత్తిపోతలపథకం శవంవేశామనీ చెప్పారు. దీంతో ఎన్‌డిఆర్ఎఫ్ బృందం ఎంతో సాంకేతిక పరిజ్ఞానాంతో నిశింతం గాలింపు చర్యలు చేపట్టి శవం లేదనీ తేల్చిచెప్పారు. మరొక ప్రదేశంలో గాలింపు చర్యలు చేపట్టారు. ఆ ముగ్గురి పిల్లలను స్వయాన డిఐజి ఆధ్వర్యంలో ముగ్గురిని మూడు వాహనాలల్లో శక్రవారం తీసుకుని వచ్చి కొత్త ముచ్చుమర్రి స్మశాన వాటిక ప్రదేశంతోపాటు ఒక వ్యవసాయ బావని చూపించారు.




# అమ్మాయిని అత్యాచారం చేసి హత్యచేసిన ముగ్గురు బాలురు తప్పడు సమాచారం

**(మొదటి పేజీ తరువాయి)** అయినా అప్రదేశంలో శవం లభ్యం కావడంలేదు. పోలీసులకు అనుమానం వేసి అమ్మాయిని అత్యాచారం చేసి హత్యచేసిన ముగ్గురు అబ్బాయిలు భయపడి వారి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చివుంటారనీ వారి ప్రమేయం తప్పనిసరిగావుంటుందనీ భావించిన పోలీసులు అధికారులు ముగ్గురి అబ్బాయిలకు సంబంధించిన బందువులను అదుపులోకి తీసుకుని విచారించగా ముచ్చుమర్రి ఎత్తిపోత పథకం కాలువ శివారంలో శవం వేశామనీ సమాచారం ఇవ్వడంతో శనివారం పాత ముచ్చుమర్రి, పాత ఎల్లాల, సంగమేశ్వరం కృష్ణానదిలో ఇంజన్‌బోట్లు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం, గాలింపు చర్యలు కొనసాతిస్తున్నా వాసంతి శవం లభ్యకాలేదు. పోలీసులు వర్గాలుఎన్నోకోణాలనుండి సంఘటనను క్షేదించేందుకు విశ్వప్రయత్నాలు కొనసాగుతున్నాయి. వారం రోజులు కావస్తున్నా డిఐజి స్థాయి నుండి క్రిందిస్థాయి సిబ్బంది దాకా ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టినా అత్యాచారం అనంతరం హత్యకు గురైనా అమ్మాయి వాసంతి శవం లభ్యం కాకపోబడం చర్చనీయాంశంగా మారింది. వాసంతి ఆదివారం పాతముచ్చుమర్రి పార్కుకు ఆడుకోవడానికి వెళ్లిందనీ సమాచారంతో శనివారం సాయంత్ర ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలతో



పాతముచ్చుమర్రి పార్కులోని ప్రదేశాన్ని నిశితంగా పరిశీలించారు. ఏఒక్కరిని కూడా దరిదాపుకు రానివ్వకుండా పరిశీలించారు. అదేవిధంగా పోలీసులు అధికారులు వివిధబృందాలు ఏర్పడి గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కాలువకు దాదాపు రెండు మీటర్ల దూరంలో జాగిలం తీసుకొని వాచ్చరు. అయితే ఈ సంఘటన సమాచారం తెలియడంతో వివిధప్రాంతాలనుండి జనం తండోపతండాలుగా తరలివస్తున్నారు. పోలీసులు తమదైన శైలిలో ఎవ్వరికూడా అంతుబట్టకుండా వారు ముమ్మరంగా గాలింపు చర్యలు చేస్తున్నారు. అయినా అచూకి లభ్యంకాకపోవడంతో చర్చనీ యాంశంగా మారింది. శుక్రవారం పెద్దఎత్తున గ్రామంలో ర్యాలీ నిర్వహించి పోలీసు స్టేషన్ ముట్టడిచేయడంతో శనివారం సాయంత్రం కల్లా శవం లభ్యమవుతుందనీ చెప్పారు. శనివారం కూడా అలాగే పోలీసులు చెప్పారు. అయితే ఏమాంత్రం వాసంతి శవం ఆచూకిలభ్యం కాకపోవడంతో ఆదివారం తప్పనిసరిగా లభ్యం అయ్యేఅవకావం వుందనీ ఇంటితో సంఘటన ఒక కొల్కివచ్చే అవకాశంవుందనీ బావిస్తున్నారు. డిఐజి, ఎస్పీ, డిస్పీలు, సిఐలు, ఎస్‌ఐలు, ఎఎస్‌ఐలు ప్రత్యేక పోలీసు బలగాలుఎస్పీడిఆర్‌ఎఫ్, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు విస్తృతంగా జల్లడపట్టి గాలింపు కొనసాగిస్తునేఉన్నారు. వాసంతి అత్యాచారం చేసి హత్యచేసిన ముగ్గురు నిందితులను, వారిబందువులను విచారిస్తున్నా అశించిన ఫలితంలేదనీ సమాచారం. అయితే అమ్మాయి వాసంతి అత్యాచారం హత్యకేసు పోలీసు యంత్రాంగాని ఒక పెను సవాలుగా మారింది.

## అమ్మాయిపైఅత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను ఉరితీయాలి



**(మొదటి పేజీ తరువాయి)** వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వహాయాంలో వెంటనే స్పందించి దుండగులపై చర్యలుతీసుకోవడం జరిగేదన్నారు. టిడిపి ప్రభుత్వ హాయాంలో మాటలకు ఆచరనకు పొంతనలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వాంసతిపై అత్యాచారం చేసి హత్యచేసి ఆనవాలు లేకుండా చేసిన దుండగులను కఠినంగా శిక్షించడంతోపాటు ఉరిలేక కాల్చవేయాలన్నారు. నిరుపేదలైన వాసంతి కుటుంబానికి రూ. 10లక్షల అర్ధిక సహాయం అందించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలనీ ఇద్దరి పిల్లలకు ప్రభుత్వం చదివించి వారికుంటుంబాన్ని ఆదుకోవాలనీ ఆలూరు ఎంఎల్‌ఏ విరుపాక్షి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పగిద్యాల మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, మాజీ నందికొట్కూరు మార్కెట్ యార్డు చైర్మెన్ మల్లారెడ్డి, పగిద్యాల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు చంద్రారెడ్డి, నాయకులు నాగశేనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీలతో అధికారుల్లో దడ పుట్టిస్తున్న ఎమ్మెల్యే

**(మొదటి పేజీ తరువాయి)** ఉపాధ్యాయుల సమస్యల పై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. అలాగే అన్ని వర్గాల ప్రజలు తమను ఆదరించారని యూనియన్లు, వర్గాలను పక్కనపెట్టి అందరి కోసం పనిచేస్తామన్నారు. మాజీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నాడు తప్పుడు కేసు పెట్టి జైలులో పెట్టడంలో కీలక పాత్ర వహించారని దీని కోసం బుగ్గనను ఓడించేందుకు స్వయనా నారా చంద్రబాబు నాయుడే తనను డోన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించగా అతి తక్కువ సమయంలోనే అన్ని వర్గాల ప్రజలు తనను ఆదరించి విజయం కట్టబెట్టారన్నారు. వారందరికి అన్ని వేళల్లో అందుబాటులో ఉండి అన్ని రకాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. అదే విధంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం నందు ఆర్యవైశ్యులు ఎమ్మెల్యేను దుశ్శాలువలు, పూలమాలలతో సత్కరించడం జరిగింది. వ్యాపారపరమైనటువంటి సమస్యలను ఆర్యవైశ్యుల ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. అన్ని సమస్యలను పరిష్కరిస్తామని అలాగే అన్ని వర్గాలతో తమ కుటుంబానికి మంచి అనుబంధం ఉందని ఆయన అన్నారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ మండల కనీ్వనర్ యల్ల నాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, కార్యదర్శి షేక్షావలి చౌదరి, భీమేశ్వరరెడ్డి, ఎరుకలి చెరువు శివ, పోలూరు రాఘవరెడ్డి, ఉన్నం చంద్రశేఖర్, సుధాకర్, తిరుమలేష్ చౌదరి, లోకేష్ గౌడ్, లక్ష్మన్న, కొట్టాల మహేష్, సర్పంచ్‌లు శ్రీనివాసుల యాదవ్, నాగరాజు, కౌన్సిలర్లు రామాంజనేయులు, రామగోపాల్, నాయకులు ఆవుల రామకృష్ణ, మోహన్‌గౌడ్, పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## మరో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు కృషి

**(మొదటి పేజీ తరువాయి)** అనతరం జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావుతోపాటు స్విమ్మింగ్ పూల్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ కర్నూలు నగరంలో క్రీడలు అంటే మొదటగా గుర్తు వచ్చేది రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, మ ంత్రి టీజీ భరత్ అని వివరించారు. వారి సహకారంతోనే రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా కర్నూలు నగరంలో క్రీడలు అభివృద్ధి చెందుతాయని చెప్పారు.

## సర్వజనవైద్యశాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం

**(మొదటి పేజీ తరువాయి)** వైద్యశాలలకు ప్రతి రోజు 1200నుండి 1400 వరకు పేషంట్లు రావడము జరుగుతుందని తగిన నంత మేరకు సౌకర్యాలు లేవని సూడెంట కలెక్టరుకు నివేదిక ఇచ్చారువైద్యుల కొరత తక్కువగా ఉందని కార్డియాలజిస్టు సూపర్ స్పెషాల్టి డాక్టర్ల కొరత ఉందని కలెక్టరుకు వివరించారు. ఈతనికీలో డాక్టరు జఫరుల్లా వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## వేదావతి ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించండి

**:- తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును కలిసిన ఆలూరు నియోజకవర్గ తెదేపా నాయకులు**



**ఆలూరు, జూలై 13, ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలోని వేదావతి ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో ఆలూరు నియోజకవర్గంలోని తెదేపా మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జులు, మాజీ జడ్‌పిటిసిలు కలిసి విన్నవించినట్లు మాజీ జడ్‌పిటిసి మీనాక్షినాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌లను కలిసి ఆలూరు అభివృద్ధి, రాజకీయ అంశాలు వారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అలాగే పార్టీ కోసం అహర్నిషలు కష్టపడ్డ వారికి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని వారు కోరారు. కలిసిన వారిలో మండల కన్వీనర్లు అశోక్ యాదవ్, వలి, సుధాకర్, తిప్పయ్య, విజయభాస్కర్, నాయకులు చిన్నహ్యాట శేషగిరి, రజని, వెంకటేష్ చౌదరి, భారతి, లక్ష్మణ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాల్సింది పోయి హత్య చేయడం దారుణం




**ఆదోని, జూలై 13, ప్రభాతవార్త :** భూ సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాల్సింది పోయి హత్య చేయడం దారుణమని సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు లక్ష్మన్న, లింగన్నలు అన్నారు. ఈ హత్యకు పాల్పడిన (టిడిపి వర్గీయులుగా భావించే) అగ్రవర్ణాలకు చెందిన రాఘవేంద్రరెడ్డి, శ్రీధర్‌రెడ్డితో పాటు మరో ఇద్దరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం ఉందని ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందనే ధీమాతో దళిత మహిళపై ఇలాంటి దారుణానికి ఒడికట్టడం సరైంది కాదన్నారు. ఇలాంటి హత్యలను ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ఖండించాలన్నారు. హంతకులను కఠినంగా శిక్షించాలని అలాగే భూ వివాదాలు ఆదోని నియోజకవర్గంలో ఎక్కువగా ఉన్నాయని, గత రెవెన్యూ అధికారుల వైఫల్యమే ఇందుకు కారణమని వారు విమర్శించారు. ఇలాంటి భూసమస్యలు ఎక్కడున్నా వెంటనే రెవెన్యూ, పోలీస్ అధికారులు జోక్యం చేసుకుని సామరస్యంగా పరిష్కరించాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే భూ సమస్యలు పరిష్కరించే విధంగా రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ గోపాల్, తిప్పన్న, మండల కార్యదర్శి వర్గ సభ్యులు రామాంజనేయులు, పట్టణ నాయకులు కృష్ణమూర్తి, వెంకటేష్, మండల నాయకులు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాల లీజును సద్వినియోగం చేసుకోండి ; డీపీటీఓ



**ఆదోనిలీగల్, జూలై13, ప్రభాతవార్త;** ఆదోని ఆర్టీసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ కొత్త బస్టాండు ప్రాంతంలో ఉన్న ఖాళీ స్థలాల లీజులను సద్వినియోగం చేసుకోవాలని ఔత్సాహిక వ్యాపారవేత్తలకు జిల్లా ప్రజా రవాణా అధికారి పి.శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక డిపో కార్యాలయంలో వ్యాపారవేత్తలతో సమావేశమయ్యారు. ఆదోని బస్టాండులో ఉన్న ఖాళీ స్థలాలను 15 సంవత్సరాలపాటు లీజుకు ఇస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి గల వ్యాపారవేత్తలకు సంబంధించిన ఆర్టీసీ నిబంధనల మేరకు పాల్గొని వారి జీవనోపాధిని పొందాలని కోరారు. మరిన్ని వివరాలకు సా ్థనిక ఆర్టీసీ డీఎంను సంప్రదించాలని కోరారు. దాదాపు 14 మంది వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం మహమ్మద్‌రఫీతో పాటు చీఫ్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సంతజూటూరులో పశుగ్రాస వారోత్సవాలు



**బండిఆత్మకూరు, జూలై 13, ప్రభాతవార్త:** మండలంలోని సంతజూటూరు గ్రామంలో శనివారం పశుగ్రాసవారోత్సవాలు రైతుల సమక్షంలో మండల పశువైద్యాధికారి అనుష, విఎల్ఓ నూర్ అహమ్మద్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాటి రైతులకు పశుగ్రాసాల ప్రాముఖ్యత వాటిపై అవగాహన రైతులకు కల్పించారు. ఈసందర్భంగా విఎల్ఓ నూర్ అహమ్మద్ మాట్లాడుతూ పాడి రైతులకు పశుగ్రాసాల వృద్ధి, ప్రాముఖ్యతను వివరించారు. ప్రతిపాడి రైతు తన భూమిలో కనీసం 25 సెంట్ల పశుగ్రాసాన్ని సాగుచేసి దీనిపై వచ్చే పశుగ్రాసం దిగుబడితో రెండు పశువులను మేపుకొని పాలు ఉత్పత్తిని గణనీయంగా పెంచవచ్చన్నారు. పచ్చిగడ్డితో పాలు దిగుబడి వెన్నశాతం పెరుగుతుందని వివరించారు. ఏపీ ప్రభుత్వం పాడి రైతులకు పశుగ్రాస విత్తనాలను 75 శాతం రాయితీపై విత్తనాలు అందిస్తుందన్నారు. 5 కేజీల జొన్నగడ్డి విత్తనాలు రూ.115లకు, రూ.5 కేజీల మొక్కజొన్న గడ్డివిత్తనాలకు రూ.85లకు ప్రభుత్వం రాయితీతో ఇస్తుందన్నారు. ఈ అవకాశాన్ని పాడిరైతులు ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సబార్డినేట్ బాదుల్లా, గోపాలమిత్ర శంకర్, రైతులు మౌలిసు, నాగిరెడ్డి, భాస్కర్, అంబటి కృష్ణారెడ్డి, రామలింగారెడ్డి, శ్రీధర్, సుమన్, నాగేంద్ర, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో మొహర్రం వేడుకలు జరుపుకోవాలి



**చాగలమర్రి, జూలై 13, ప్రభాతవార్త:** ప్రశాంత వాతావరణంలో మొహర్రం వేడుకలు జరుపుకోవాలని ఎస్ఐ రమణయ్య సూచించారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణంలో హిందు, ముస్లిం పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా జరిగే ఈ మొహర్రం వేడుకల్లో ఎవరైనా అలజడులు సృష్టించిన, గొడవలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉత్సవాల్లో సమయంలో అత్యుత్సాహం ప్రదర్శించి రెచ్చగొట్టేలా వ్యవహరిస్తే ఎంతవానినైనా ఉపేక్షించేదిలేదన్నారు. లాలుస్వామి ఊరేగింపు సమయంలో ఎలాంటి మరణాయుధాలు కనిపించినా, కట్టెలు కనిపించినా అట్టి వారి పై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఖాజీ యూనుస్, గ్రామ పెద్దలు గుత్తి నరసింహులు, రఫి, కొలిమి ఉసేన్ వలి, సల్ల నాగరాజు, అనిఫ్, వేణుగోపాల్‌రెడ్డి, రామసుబ్బయ్య యాదవ్, అజీమ్, సత్యనారాయణ, భాస్కర్‌రెడ్డి, అజీమ్, జిలాన్, మధు, షఫి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యరంగంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**పత్తికొండ, జూలై 13, ప్రభాతవార్త :** వైద్యరంగంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపి మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎస్ మునెప్ప, ఏఐటియుసి తాలుక, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంటయ్య, రంగన్న, గుండుభాషాలు అన్నారు. శనివారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్య ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆసుపత్రి ఆవరణలో ఆనంద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ మునెప్ప మాట్లాడుతూ కార్మికులకు, శానిటేషన్ కార్మికులకు జీఓ నంబర్ 549ప్రకారం ప్రతి కార్మికుడికి నెలకు రూ.16వేలు వేతనం ఇవ్వాల్సి ఉండగా తక్కువ జీతాలు ఇస్తున్నారని ఐదు నెలలుగా జీతాలు చెల్లించకుంటే వారి కుటుంబాలు ఎలా గడపాలని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సెక్యూరిటీ గార్డ్ ్స కు జీఓ నంబర్ 43ప్రకారం రూ.11వేలు జీతం రావాల్సి ఉంటే తక్కువ జీతం ఇస్తున్నారని అది కూడా మూడు నెలలు జీతాలు చెల్లించకుండ ఇబ్బందులు పెడుతున్నారన్నారు. అలాగే ఈఎస్ఐ కార్డులు ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఆరోగ్యమిత్ర, బ్లడ్ బ్యాంక్ ఆపరేటర్లకు, జిడిఎ సిబ్బందికి కనీస వేతనం రూ.24వేలు ఇవ్వాలని, ఆప్కోస్‌లో చేస్తున్న వారి సర్వీసు రెగ్యులర్ ఉద్యోగులుగా చేయాలని లేనిపక్షంలో టైం స్కేల్ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే పెండింగ్ జీతాలు ఇవ్వాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవయ్య, ఆనంద్‌కుమార్, భూషయ్య, శుభన్, నారాయణ స్వామి, రాజేశ్వరి, గురుస్వామి, చంద్రకళ, సురేష్, లక్ష్మి, సుంకులమ్మ, విశాల తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ గుండమ్మను చంపిన నింధితులను 24గంటల్లో అరెస్టు చేయాలి



**ఆదోని రూరల్, జూలై 13, ప్రభాతవార్త :** మాదిగ గుండమ్మను చంపిన నింధితులను 24గంటల్లో అరెస్టు చేయకపోతే మిల్టెంట్ ఉద్యమం కొనసాగిస్తామని జైభీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చిక్కం జానయ్య మాదిగ అన్నారు. మండల పరిధిలోని నాగనాథనహళ్లి గ్రామం నందు శుక్రవారం మాదిగ గుండమ్మను పొలం తగాదాల విషయంలో అగ్రవర్ణ కులాలు ట్రాక్టర్‌తో గుద్ది, తొక్కించి అతికిరాతకంగా చంపడంతో శనివారం జైభీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చిక్కం జానయ్య మాదిగ గ్రామానికి వెళ్లి గుండమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండమ్మను అగ్రవర్ణ కులాలకు చెందిన శ్రీధర్‌రెడ్డి, రాఘవరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, బోయ రామకృష్ణ, గోవిందు, ఈడిగ నాగరాజు, రాజాసాహెబ్ వీరందరు కుట్రతోనే చంపడం జరిగిందన్నారు. జిల్లాలోని ఆదోని డివిజన్ పరిధిలో దళిత, గిరిజనులపైన హత్యలు, మానభంగాలు, భూకబ్జాలు నెమలివిప్పి పింఛంలాగా నాట్యం చేస్తుంటే అధికారులు నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. దళిత, గిరిజనులపై దాడులకు అడ్డుకట్ట వేయపోతే జిల్లావ్యాప్తంగా ఉన్న 4లక్షల మంది మాదిగలు తిరగబడతామన్నారు. గుండమ్మను చంపిన నింధితులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించాలని లేనిచో గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాడి భాదితులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. తక్షణమే జిల్లా ఎస్పీ ఈ ఘటనపై స్పందించి భాదితులకు పరిహారం విషయంలో నిర్లక్ష్యం చేయకుండ తొందరగా అందేవిధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గంధాల మణికుమార్, నియోజకవర్గ ఇంచార్జ్ మాదాసు రాజబాబు, మండల అధ్యక్షులు గుమ్మల కమిటీ రాజేంద్ర, మండల నాయకులు ఉదయ్‌కుమార్, బాలరాజ్, రాజు, ఉరుకుందు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో గ్రామ తలారి మృతి

**హొళగుంద, జూలై 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని హెబ్బటం గ్రామానికి చెందిన తలారి పెద్ద తిక్కయ్య అనారోగ్యంతో శనివారం మృతిచెందాడు. తలారి పెద్ద తిక్కయ్యకు గత కొంతకాలంగా అనారోగ్యంతో భాదపడుతున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. తలారి పెద్ద తిక్కయ్య మృతిచెందాడన్న విషయం తెలుసుకున్న తహశీల్దార్ ప్రసాద్‌రాజు, ఆర్ఐ దినోజ్ కుమారన్, విఆర్ఓ లక్ష్మినారాయణ, మండలంలోని విఆర్ఏలు, తాలుక విఆర్ఏలు ఆయన భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అందించిన రూ.25వేలు ఆర్థిక సహాయం అందచేశారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



**ఆదోని రూరల్, జూలై 13, ప్రభాతవార్త :** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ అల్లమ్మ గారి సరళమ్మ, అల్లమ్మ గారి పురుషోత్తంరెడ్డిలు అన్నారు. శనివారం మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో సర్పంచ్ అల్లమ్మ గారి సరళమ్మ ఆద్వర్యంలో పురుషోత్తం రెడ్డి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేయించారు. ఈ సందర్భంగా పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల చేత గ్రామంలో డ్రైనేజీ కాలువలు శుభ్రపరచడం జరిగిందన్నారు. మురికి కాలువల వద్ద నీరు నిల్వ లేకుండ శుభ్రపరిచి ఎలాంటి అంటువ్యాధులు ప్రబలకుండ ముందు జాగ్రత్తగా శుభ్రం చేయడం జరిగిందన్నారు. అలాగే గ్రామస్తులకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు.

## మార్లమడికి-హొళగుంద విద్యార్థి బస్సులు నడపండి



**హొళగుంద, జూలై 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మార్లమడికి గ్రామం నుండి హొళగుంద గ్రామానికి విద్యార్థి బస్సు నడపాలని మార్లమడికి గ్రామస్తులు డిమాండ్ చేశారు. శనివారం వారు మాట్లాడుతూ గ్రామానికి విద్యార్థి బస్సు రాకపోవడంతో విద్యార్థులకు నడక తప్పడం లేదన్నారు. గ్రామం నుండి 6-10 తరగతి, ఇంటర్ చదివే విద్యార్థులు దాదాపు 60మంది ఉన్నారని ప్రతిరోజు హొళగుందకు వస్తారని కర్ణాటక సరిహద్దు గ్రామమైన మార్లమడికి గ్రామానికి బస్సు లేకపోవడంతో వారందరు ఆదారిలో వచ్చే మోటార్ సైకిల్, ఆటోలు ఇతర వాహనాలలో బడికి వస్తూపోతున్నారని ఇలా రావడం వల్ల ఏదైన ప్రమాదం జరిగితే ఎలా అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిసార్లు విద్యార్థులకు ప్రమాదాలకు కూడా గురయ్యారని గ్రామస్తులు వాపోయారు. కర్ణాటక నుంచి వచ్చే బస్సుల్లో విద్యార్థులను ఎక్కించుకోవడం లేదని ప్రతిరోజు 5కి.మీలు రావడం 5కి.మీలు పోవడం విద్యార్థులకు భారంగా మారిందన్నారు. కావున అధికారులు స్పందించి విద్యార్థులకు బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్లమడికి రంగప్ప, హనుమంతప పాల్గొన్నారు.

## కర్నూలులో కిమ్స్ కడల్స్ సేవలు



**కర్నూలు హాస్పిటల్, జూలై 13, ప్రభాతవార్త:** ఇనాళ్లు హైదరాబాద్ లాంటి పెద్ద పెద్ద నగరాలకు మాత్రమే పరిమితమైన కిమ్స్ కడల్స్ ఆసుపత్రి సేవలు ఇప్పుడు రాయలసీమలోని కర్నూలు నగరానికి కూడ తరలివచ్చాయి. కర్నూలులోని కిమ్స్ ఆసుపత్రిలోకొత్తగా అభివృద్ధిచేసిన మాత శిశువు సూపర్‌స్పెషాలిటి సేవల విభాగమైన కిమ్స్ కడల్స్ అసుపత్రిని కిమ్స్ గ్రూప్ సిఎండి డా.బొల్లినేని భాస్కర్‌రావు శనివారం ఉదయం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతా శిశుసంరక్షణలో ఇది సరికొత్త అధ్యాయం. రాయలసీమ ప్రాంత వాసులకు స్త్రీలు మరియు పిల్లల సంరక్షణ విషయంలో అత్యున్నతస్థాయి సేవలు అందించడానికి కిమ్స్ కడల్స్ ఆసుపత్రి కర్నూలుకు వచ్చింది. ఇక్కడ నియోనాటల్ ఐసియూ పిడియాట్రిక్ కార్డియాలజీ, పిడియాట్రిక్ న్యూరాలజీ, పిడియాట్రిక్ నెప్రాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, పిడియాట్రిక్ కార్డియోదోరాసిక్ సర్జరీలు కూడ వస్తాయి ఇలాంటి అత్యాదునిక వైద్యసేవలు కావాలంటే ఇప్పటివరకు హైదరాబాద్, బెంగుళూరు లాంటి నగరాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఇక రాయలసీమ వాసులకు కర్నూలులోనే అందుబాటులోకి వస్తాయి. అత్యంత క్లిష్టమైన ప్రసవాలు కూడ ఇక్కడ చేస్తారు. కవలలు, ముగ్గురు పిల్లలు ఉన్న కేసులు తరచు గర్భవిచ్చితి అవుతున్న కేసులు, మధుమేహం లేదా కాలేయ సమస్యలు ఉన్న మహిళలకు ప్రసవాలు పైబ్రాయిడ్ల వల్ల ఇబ్బంది అవుతున్న, రక్తహీనత ఉన్న ఓవేరియన్ సిస్టులు ఉన్న కిడ్నివ్యాధులు ఉన్నా ఐవిఎఫ్ కేసులు, కిడ్నిమార్పిడి చేయుచుకున్న మహిళలకు క్లిష్టమైన ప్రసవాలంటివి ఇక్కడ చేస్తారు. ఈకార్యక్రమంలో రీజినల్ హెడ్ కిశోర్‌రెడ్డి, ఎస్‌వి సిఓఓ డా.సునీల్, వైద్యనిపుణులు డా.సుధాకర్, డా.రఫీక్ అహమ్మద్, డా.గోవర్ధన్‌రెడ్డి, డా.వెంకటశెట్టి, డా.లక్ష్మీప్రసన్న, డా.శిల్పా, డా.కుసుమ, డా.శ్రీకాంత్, డా.శ్వేతా రాంపల్లి, డా.మహమ్మద్ ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వరదేంద్రతీర్థుల ఉత్తరారాధన వేడుకలు



**మంత్రాలయం, జూలై 13, ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని పూణే పట్టణంలో వెలసిన శ్రీవరదేంద్రతీర్థుల ఉత్తరారాధన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మంత్రాలయం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పీఠాధిపతి శ్రీ వరదేంద్రతీర్థుల మూలబృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం, మూలరాముల పూజ, మహా మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. అశేష భక్తులమధ్య స్వామివారికి స్వర్ణ రథోత ్సవం నిర్వహించారు. అంతకుము ందు వసంతోత ్సవం చేశారు. ఈ వేడుకల్లో పూణే లక్ష్మిరోడ్ ఎంఎల్ఏ రవీంద్ర ధంగేకర్‌పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు. ఈ పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు. భక్తులకు పీఠాధిపతి అనుగ్రహసందేశం ఇచ్చారు. అనంతరం భక్తులకు తప్తముద్రధారణ చేశారు. తరలివచ్చిన భక్తులను ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## చిన్నారిని హత్య చేసిన కిరాతకులను కఠినంగా శిక్షించాలి :- ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి

**ఆలూరు, జూలై 13, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమ ర్రి గ్రామంలో తొమ్మిదేళ్ల చిన్నారిని ఏడురోజుల క్రితం అత్యాచారం చేసి అత్యంత కిరాతకంగా చంపిన వారిని కఠినంగా శిక్షించాలని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. శనివారం ఎమ్మెల్యే విరుపాక్షి ముచ్చుమర్రి గ్రామానికి వెళ్లి వాల్మీకి వాసంతి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ గత ఏడు రోజుల క్రితం అత్యాచారం చేసి అత్యంత కిరాతకంగా చంపి శవం ఎక్కడ పడేశారో కూడా తెలియకుండ నాటకమాడుతున్న మైనర్ బాలురిని కఠినంగా శిక్షించాలన్నారు. ప్రభుత్వం గత ఏడు క్రితం కస్టడిలోకి తీసుకుని విచారిస్తున్నామని అయితే వాల్మీకి వాసంతి మృతదేహాన్ని మాత్రం గుర్తించలేదని ఇది అసమర్థ ప్రభుత్వమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఒక మహిళా హోంమంత్రి అయ్యుండి కూడా కనీసం భాదిత కుటుంబానికి భరోసా కల్పించలేదని మండిపడ్డారు. ఆ కుటుంబాన్ని ఓదార్చి రూ.10లక్షల ఆర్థిక సహాయం, ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. అనంతరం భాదిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం అందచేశారు.

## పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు సన్మానం



**ఆదోని, జూలై 13, ప్రభాతవార్త :** ఇటీవల పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు శనివారం స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఎస్‌టియు ఆదోని రీజియన్ ఆద్వర్యంలో సన్మాన కార్యక్రమం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ పి నాగేంద్రప్ప అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదోని శాసన సభ్యులు పార్థసారథి హాజరై పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులైన ఎస్‌టియు నాయకులు వి శ్రీనివాసులు, ఎన్ రామయ్యలను సన్మానించారు. తదనంతరం ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన శ్రీనివాసులు, రామయ్యలు ఉపాధ్యాయ లోకానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు బి వెంకటేశ్వర్లు, బి నాగరాజు, రామ్మోహన్‌రెడ్డి, రమేష్ నాయుడు, వీరచంద్ర యాదవ్, వెంకటస్వామి, చిరంజీవిరెడ్డి, లోక్య నాయక్, కాశీ విశ్వనాథ్ శాస్త్రి, నరసింహులు, రవి, శ్రీనివాసులు, నాగ ప్రసాద్, అయ్యప్ప, నూర్ అహ్మద్, గౌస్, రాజా సతీష్, మారయ్య, నారాయణ, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి వైసిపి కౌన్సిలర్లు..



**ఎమ్మిగనూరు జూలై, 13 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరులో పలువురు వైసిపి కౌన్సిలర్లు 5వ వార్డుకు చెందిన అమానుల్లా, 7వ వార్డు ఎరుకల సూరి, 11వ వార్డు గట్టు రఫీక్, 15వ వార్డు ఇషాక్, 23వ వార్డు చంద్రమోహన్ రెడ్డితో పాటు 29వ వార్డు రజితమ్మలతో పాటు వార్డు మెంబర్లు టిడిపిలో చేరారు. ఈసంధర్భంగా ఎమ్మెల్యే బి.వి.జయనాగేశ్వర రెడ్డి, టిడిపి పరిశీలకుడు శ్రీరాములు వారికి పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వైసిపి ప్రభుత్వ హయంలో పేరుకు మాత్రమే కౌన్సిలర్లుగా ఉంటూ వార్డులోని ప్రజలకు ఎటువంటి అభివృద్ధి చేయలేక మనసు చంపుకొని బొమ్మల మాదిరి ఉన్నామని, కనీసం ఇప్పుడైనా తమని నమ్ముకొని ఓట్లు వేసిన వార్డు ప్రజలకు చేతనైనంత అభివృద్ధి చేయాలని నిశ్చయించుకొని ఎమ్మెల్యే బి.వి.జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి పార్టీ తీర్థం పుచుకున్నట్లు తెలిపారు.

## మద్దిలేటిస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి



**బేతంచెర్ల, జూలై 13, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామిని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ఈవో మరియు ఉపకమిషనర్ ఎం.రామాంజనేయులు, వేదపండితులు, ప్రధాన అర్చకుడు ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలను, శేషవస్త్రాలను అందజేశారు. ఆయనతోపాటు న్యాయవాది భాస్కర్‌రెడ్డి, ఎరుకలి చెరువు శివ, మండల కన్వీనర్ యల్ల నాగయ ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, భీమేశ్వరరెడ్డి, మాజీ ఎంపిటిసి ప్రభాకర్‌రెడ్డి, అంబాపురం సర్పంచ్ శ్రీనివాసుల యాదవ్, బుక్కాపురం సర్పంచ్ నాగరాజు, లక్కసాగరం లక్ష్మిరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మద్దిలేటిస్వామి ఆలయానికి రూ.3.17లక్షల ఆదాయం

**బేతంచెర్ల, జూలై 13, ప్రభాతవార్త:**

ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి, శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి రూ.3,17,066ల ఆదాయం చేకూరినట్లు ఈవో మరియు ఉపకమిషనర్ రామాంజనేయులు శనివారం తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగా వివిధ సేవా టిక్కెట్ల రూపంలోను, లడ్డూ ప్రసాదాల విక్రయాల ద్వారా, విరాళాలు, బాడుగలు, లీజుల ద్వారా ఈ మొత్తం చేకూరినట్లు ఆయన తెలిపారు. అలాగే పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.

# ప్రధాన రహదారిలో కాలినడకకూ .. ఇబ్బందులే ...!

- పార్కింగ్ స్థలంగా మారిన పాత బస్టాండ్
- పెరిగిన ట్రాఫిక్‌తో .. 108 వాహనంకు అడ్డంకులే ..!!
- నియంత్రణపై విఫలమవుతున్న పోలీసులు



**కోడుమూరు, జులై 13, ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణంలోని ప్రధాన రహదారిలో కాలినడకకూ .. ఇబ్బందులే తలెత్తుతున్నాయి. రద్దీగా మారుతున్న ఈ మార్గాన పాదచారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని రోడ్డును దాటాల్సిన పరిస్థితులు నెలకొనడం శోచనీయం. ఈ ట్రాఫిక్ సమస్యల మూలంగా ఒక్కొక్క సారి ఈ మార్గాన వెళ్లే 108 వాహనంకు కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇలా రోజు రోజుకి పెరుగుతున్నా ... ట్రాఫిక్ సమస్యలపై ఎప్పటికప్పుడు నియంత్రాల్సిన పోలీసులు ఘోరంగా విఫలమవుతున్నారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రధాన రహదారిలో విధులు నిర్వహించాల్సిన పోలీసుల జాడ కూడా కానరావడం లేదనేది తెలుస్తోంది. ట్రాఫిక్ సమస్యలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు అటు వైపు వెళ్లక పోవవడం గమనార్హం. దీంతో పెరిగిన ట్రాఫిక్ సమస్యల వల్ల పోలీసుల నుంచి ఎలాంటి చర్యలు లేక పోవడంతో ఈ మార్గాన రోడ్డుకి ఇరువైపుల అడ్డదిడ్డంగా ఆటోలు, ద్విచక్రవాహనాలు, ప్రైవేటు వాహనదారులతో పాటు చిరువ్యాపారులు అంతా ప్రధాన రహదారిని అనుమతి స్థలంగా మార్చుకున్నారన్న సందేహాలు లేవలెత్తుతున్నాయి. వీటి నిర్వాహకం వల్ల ప్రధాన రహదారిని ఇరుకు చేసి భారీ వాహనాల రాక పోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. నేడు వాటి వల్ల ఈ మార్గాన వెళ్లే ఆర్టీసి బస్సులు, భారీ వాహనాలు వెళ్లాలంటే ఇక్కడ ఏర్పడే ట్రాఫిక్ సమస్యలతో ప్రతి అరగంటకు ఒక సారి వాహనాలు నిల్చి పోవాల్సిన పరిస్థితులు ఏర్పాడుతున్నాయి. ప్రైవేటు వాహనాలు అడ్డదిడంగా రోడ్డుకి నిలపుదల చేయడంతో ఒక్కొక్క సారి అత్యవసర పరిస్థితుల్లో వెళ్లే 108 వాహనాలకు కూడా ఇబ్బందులు తులెత్తతున్నాయంటే .. ఇక్కడ పోలీసుల నిర్లక్ష్య వైఖరికి ఇదే నిదర్శనం అని చెప్ప వచ్చు. ఇలాంటి సమస్యలు అన్నీ స్థానిక పాతబస్టాండు నుంచి కొత్త బస్టాండు వరకు ఏర్పడుతున్నాయి. ఈ ప్రాంతంలో రోడ్డుకి అటు, ఇటు వైపు వాహనాలను ఎక్కడికక్కడే నిలుపు చేయడంతో వాహనదారులకు పాతబస్టాండు పార్కింగ్ స్థలాలుగా మారి పోయ్యాయి. ఇలా ఇరుకుగా మారిన ప్రధాన రహదారిలో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరగడం సహజంగా మారడం శోచనీయం. ఈ మధ్య కాలంలో ట్రాఫిక్ సమస్యలు వల్ల ఒకరు మృతి చెందగా మరోకరు తలకు గాయాలు తగిలి మతి స్థిమితంలోనయ్యాడు. పోలీసుల నిర్వాహకం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల వల్ల ప్రజలకు రక్షణ లేకుండా పోతుందని బాదిత కుటుంబాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా .. స్థానిక పోలీసులు పెరిగిన ట్రాఫిక్ సమస్యలపై అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని స్థానికులు కోరుతున్నారు.

## ఎయస్‌టి ట్రైకర్ కార్పరేషన్ చైర్మన్ రేసులో దుమావత్ స్వామినాయక్ ?



**నంద్యాల, జూలై 13, ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర యస్‌టి కార్పరేషన్ చైర్మన్ రేసులో యన్‌యండి ఫరూక్ ప్రదాన అనుచరుడైన దుమావత్ స్వామి నాయక్ ఉన్నట్లు సమాచారము. టిడిపి అవిర్భావము నుండి పార్టి కోసం అహర్నిలు కృషి చేసిన స్వామినాయక్‌కు యస్‌టి కార్పరేషన్ చైర్మన్ పదవి దక్కవచ్చుని అంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి యన్‌యండి ఫరూక్ ముఖ్య అనుచరుడైన స్వామినియక్ అవకాశము దక్కాలని గిరిజనులు అశిస్తున్నారు. నంద్యాల జిల్లా కొత్తపల్లె గ్రామ పంచాయతీ పరిదిలో ఉన్న అబాండంతాండకు చెందిన లక్ష్మినాయక్ యన్‌టిఅర్ స్థాపించిన టిడిపి పార్టి అవిర్భావము అనంగా 1982 నుంచి యన ్‌యండి ఫరూక్ గెలుపు కోసం కీలకంగా పని చేశారు. తండ్రి లక్ష్మినాయక్ మార్గంలోనే దుమావత్ స్వామినాయక్ కూడా ఎన్నోఒడుదుడుకులు ఎదర్కొంటు గ్రామా అదిపత్యము కోసం అనేక రకాల కేసులతో పాటు బాంబు దాడులను సైతము ఎదుర్కొన్నారు. 2012పంవత్సరములో స్వామినాయక్ తండ్రి లక్ష్మినాయక్ మరణాంతరము గ్రాయంలో దుమావత్ స్వామి నాయక్ తెలుగు దేశం పార్టికి కీలకంగా మారాఉ. కార్యకర్తగ ఖపార్లిఓ ఉంటూ 2014సంవత్సరములోటిడిపి అదికారములోకి రావడానికి తన వంతు శాయశక్తుల కీషి చేయడము జరిగింది. అదే విదముగా 2017లో జరిగిన ఉపెన్నికల్లో మరియు 2019 లోని జనరల ఎన్నికల్లో తన గ్రామంలో టిడిపికి మందచి మెజార్టిని తెపి ్చంచి శబాస్ అనిపించుకున్నారు. తన సేవలను టిడిపి ప్రభుత్వం గుర్తించి 2014లో యస్టఇ సెల్ జిల్లా అద్యక్షునిగా ఎన్నికఅయ్యాడు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ప్రజలతో ప్రజా సంఘాల నాయకులతో మంచి సంబందగాలున్న స్ా ్వమి నాయక్‌ను 2022లో టిడిపి పార్టి గుర్తించి రాష్ట్ర యస్‌టి పెల అదికార ప్రతినిదిగా ఎన్నుకోవడము జరిగింది. అంతు కాకుండా 2024 ఎఇన్నకల్లో ఉమ్మడి కరూ ్నలు జిల్లాలో ఉన్న తాండల్లో విస్తృతతంగా పర్యటించి గిరిజనులను టిడిపి ఓటర్లుగా మారల్యచడముతో కీలక పాత్ర పోషించారు. అ1ద ఇనుంచి మంత్రి ఫరూక్ ముఖ్య అనుచరుడుగా ఉంటున్న స్వామి నాయక్ పార్టికి చేసిన సేవలను గుర్తించి ఖప్టి ఇచ్చే నామినెటెడ్ పదవులోల కీలక పదవి వరిస్తుందిన గిరిజనులు స్వామినాయక్ అబిమాఇనులు అశాబావము వ్యకకతం చేస్తున్నారు. చూద్దాం పార్టి స్వామినీ చేరదీస్తుందా? చెయ్యి ఇస్తుందో వేచి చూద్దాం?

# పోతుదొడ్డిలో టిడిపి, వైకాపా వర్గీయుల మధ్య ఘర్షణ

### గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే కోట్ల

### కంకర ఫ్యాక్టరీపై పెరిగిన వాదాలు..పరస్పర దాడులు



**ప్యాపిలి జూలై13(ప్రభాతవార్త):** గ్రామాలలో రాజకీయ రగడలు రగులు తున్నాయి. చిన్న చిన్న కారణాలకు రాజకీయ రంగును పులుముతున్నారు. వివాదాలు పెరిగి ఘర్షణలకు పాల్పడతున్నారు. ప్యాపిలి మండలంలో అత్యంత సమస్యాత్మక గ్రామమైన పోతుదోడ్డి గ్రామంలో శనివారం టిడిపి, వైకాపా వర్గీయుల మద్య భారీస్థాయిలో ఘర్షణ జరిగింది. పోతుదోడ్డి గ్రామ శివారులో మాజీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి బంధువుకు సంబంధించి కంకర ప్యాక్టరీని గ్రామానికి చెందిన కోంతమంది టిడిపి నాయకులు మూసివేయాలని గత కొంతకాలంగా వాదిస్తున్నారు. కంకర ప్యాక్టరీకి పంచాయితీ అనుమతులు లేవని రైతుల పోలాలకు సంబంధించిన డబ్బులు ఇవ్వకుండ అక్రమంగా లాక్కున్నారని రైతులు వాపోతున్నారు. వైకాపా ప్రభుత్వ హయంలో కంకర ప్యాక్టరీని నిర్మించారు. కంకర ప్యాక్టరీ సమస్యలపై టిడిపి నాయకులు పలుమార్లుఉ హెచ్చరించినప్పటికి స్పందించడం లేదని, ప్యాక్టరీని బంద్ చేయాలని చెప్పడంతో అగ్రహం చెందిన వైకాపా వర్గీయులు టిడిపి నాయకులపై దాడులు చేశారు. దాడులలో వైకాపాకు చెందిన నలుగురికి, టిడిపికి చెందిన ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం డోన్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుప త్రిలో చికిత్స పోందుతున్న టిడిపి వర్గీయులను డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి నాగేశ్వరరావుయాదవ్ పరామర్శించారు. గ్రామంలో దాడులు జరగడంతో పోలీసు అధికారులు గ్రామానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇరువర్గాల నాయకులు ప్యాపిలి పోలీసుస్టేషన్‌లో పిర్యాదు చేశారు. పిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రేవనూరు దర్గాలో ప్రత్యేక ఫాతేహాలు సమర్పించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, జూలై 13, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని కోవెలకుంట్ల మండలం రేవనూరు గ్రామంలో గల దర్గాలో బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ప్రత్యేక ఫాతేహాలు సమర్పించి ప్రార్థనలు చేశారు. ఈ మేరకు బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీసీ జనార్దన్‌రెడ్డి అఖండ మెజార్టీతో విజయం సాధించడంతోపాటు రాష్ట్ర మంత్రిగా పదవిని చేపట్టిన శుభ సందర్భంగా సంజామల టీడీపీ నాయకుడు అల్లీ హుస్సేన్ రేవనూరు దర్గాలో మొక్కుబడి తీర్చుకున్నారు. ఇందులో భాగంగానే అల్లీ హుస్సేన్ కోవెలకుంట్ల నుండి రేవనూరు వరకు పాదయాత్ర చేపట్టారు. ముందుగా పాదయాత్రను బీసీ రామనాథరెడ్డి కోవెలకుంట్లలో ప్రారంభించారు. అనంతరం మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర రేవనూరుకు చేరుకోగానే ముగింపు పలికి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీం బాబు, వెల్కం ఫోటోస్టూడియో అల్తాఫ్, లాయర్ నాగేంద్రారెడ్డి, సంఘం హోటల్ హైదర్, ఇస్మాయిల్ ఖాన్, అమ్మబా, అహమ్మద్ హుస్సేన్ తదితర తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తలపై దాడిచేస్తే సహించేది లేదు -వైసీపీ లీగల్‌సెల్ ప్రసిడెంట్ ప్రతాపరెడ్డి



**నంద్యాల క్రైం, జూలై 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర ్పడిన నాటి నుండి వైసీపీ నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులను వైసీపీ లీగల్ సెల్ అధ్యక్షులు ప్రతాపరెడ్డి ఖండించారు. సిఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామిలపై దృష్టిపెడితే బాగుంటుందన్నారు. వైసీపీ నాయకులపై దాడులు చేయడాన్ని మాని ముందు ప్రజలకుఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయండి. నంద్యాల మున్సిపల్ చైర్మన్ మాబున్నిసాపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడాన్ని ఖండించారు. నంద్యాల్లో టిడిపి నాయకులు ఇసుక మాఫీయా, భూ కబ్జాలు, ఇంటిస్థలాల అక్రమణలు చేస్తున్నారని మండిపడ్డారు. నంద్యాల జిల్లాలో వైసీపీ నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడు లీగల్‌సెల్ అండగా ఉంటుందని ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో మైనర్ బాలికపై అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని సీనియర్ అడ్వకేట్ కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.

## వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**ఆదోనిలీగల్, జూలై13, ప్రభాతవార్త;** వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న, ఆదోని మున్సిపాలిటీలోని వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్‌పార్థసారథికి ఏపీ వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీస్ అసోసియేషన్ వారు విన్నవించారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేకించి కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు కంప్యూటర్ అధ్యాపకులుగా అనుభవం ఉన్న వారిని కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం ఉన్న శాఖల్లో జూనియర్ అసిస్టెంట్‌గా, విద్యాశాఖలో కంప్యూటర్ అధ్యాపకులుగా కానీ నియాకమాలు చేసేవిధంగా పరిశీలించాలని కోరారు. వార్డు విద్య కార్యదర్శులకు లైన్ డిపార్ట్‌మెంట్ క్రియేట్ చేయమని ప్రధానంగా కంప్యూటర్ సైన్స్‌లో ఉన్నత చదువుకున్న చదువుకున్న వారి యొక్క సాంకేతిక పరిజ్ఞానం గుర్తించి అవనుభవం ఉన్న వారిని విద్యాశాఖకు లేదా సాంకేతిక పరిజ్ఞానం అవసరం ఉన్న ఇతర శాఖలకు అనుసంధానిస్తూ పదోన్నతులు కల్పించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయంపై ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కారమయ్యేలా చూస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు హిమబిందు, రామచంద్రరావు, ప్రభాకర్, రాజశేకర , వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## వైసిపి ఓడిపోలేదు..మోసం చేసి ఓడించారు..!



**పెద్దకడుబూరు, జూలై 13, ప్రభాతవార్త :** గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి పార్టీ ఓడిపోలేదని కూటమి నేతలు మోసం చేసి ఓడించారని వైసిపికి 11సీట్లు వచ్చినా 40శాతం ఓటు షేర్‌తో బలంగా ఉందని ప్రభుత్వం రాలేదని వైసిపి కార్యకర్తలు ఎవరు భాదపడాల్సిన అవసరం లేదని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని మంత్రాలయం వైసిపి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో వైసిపి మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా వైసిపి పార్టీ వైపే ఉన్నారని ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కూటమి నేతలు మోసం చేసి గెలిచారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 11సీట్లు గెలిచారని కూటమి నేతలు ఎగతాళి చేస్తున్నారని వైసిపికి 11సీట్లు కాదు 40శాతం ఓటు బ్యాంకు ఉందని మరువకూడదన్నారు. సిఎం చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు కోవాలన్నారు. లేకపోతే వైసిపి తరుపున నిలదీస్తామన్నారు. నియోజకవర్గంలో తాను ఓడిపోకూడదని కార్యకర్తలు ఎంతో కృషి చేశారని వారిని ఎప్పటికీ మరచిపోను అన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు వైసిపి నాయకులు పురుషోత్తంరెడ్డి, రామ్మోహ న్‌రెడ్డి, చంద్రశేఖ ర్‌రెడ్డి, రవిచంద్రరెడ్డి, నరవ రాజశేఖర్, వివిధ గ్రామాల వైసిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.